


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | ఆదివారం 14, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 168 | పేజీలు : 8 , వెల.2.00



## భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు బ్రేక్.. భద్రతా అనుమతులపై కేంద్రం సమీక్ష

ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కి సంబంధించిన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవల ప్రారంభానికి భారత్‌లో మరింత సమయం పట్టే పరిస్థితి కనిపిస్తోంది. సంస్థకు అవసరమైన తుది భద్రతా అనుమతులను కేంద్ర హోంశాఖ తాత్కాలికంగా నిలిపివేసింది. దీంతో భారత్‌లో స్టార్‌లింక్ కమర్షియల్ సేవల ప్రారంభంపై అనిశ్చితి నెలకొంది. ఇటీవల ఇరాన్ యుద్ధం నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో స్టార్‌లింక్ టెర్మినల్స్ వినియోగంపై వచ్చిన నివేదికలు భారత భద్రతా సంస్థల్లో ఆందోళనకు కారణమయ్యాయి.

2



## అస్సాంలో కూలిన ఐఏఎఫ్ ఏఎన్-32 విమానం.. ఐదుగురి మృతి

అస్సాంలోని జోర్హాట్ రౌరియా విమానాశ్రయంలో భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 విమానం కూలిపోయింది. ఈ ఘటనలో పైలట్ సహా ఐదుగురు మృతిచెందినట్టు అధికారులు వెల్లడించారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఎగువ అస్సాంలోని వ్యూహాత్మకంగా ముఖ్యమైన వైమానిక స్థావరం సమీపంలో ఈ ప్రమాదంలో జరిగినట్టు అధికారులు భావించారు. విమానాన్ని ల్యాండ్ చేసేందుకు యత్నిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.

2



2

## స్పీకర్ వద్దకు రెబల్ ఎంపీలు.. అధిష్ఠానం అప్రమత్తం.!

తృణమూల్ కాంగ్రెస్(ువీజ)లో నెలకున్న అంతర్గత సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ పార్టీకి చెందిన 19 మంది లోక్‌సభ సభ్యులు తమదే అసలైన టీఎంసీ వర్గమని ప్రకటిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి గుర్తింపు కోరేందుకు సిద్ధమౌతున్నారు. పార్టీ అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఈ పరిణామం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ తిరుగుబాటు వర్గానికి నాయకత్వం వహిస్తున్న కూచ్ బెహార్ ఎంపీ జగదీశ్ చంద్ర బర్మా బసునియా ఇప్పటికే స్పీకర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు.



### వారం రోజుల విదేశీ పర్యటనకు

# బయల్దేరిన ప్రధాని మోదీ..

- ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ
- ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో సమావేశం
- ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశం
- పర్యటనను ఓ చరిత్రాత్మక మైలురాయి
- గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపైనా గళం విప్పుతుంది'

వివరాలు 2 లో..

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఫ్రాన్స్, స్లోవేకియాల వారం రోజుల పర్యటనకు శనివారం బయలుదేరారు. అక్కడ ఆయన జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడం సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారతదేశ వ్యూహాత్మక దార్శనికతలో ఫ్రాన్స్‌ను ఓ కీలక భాగస్వామిగా అభివర్ణించారు. ఈ



ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతీకరించినప్పటి నుంచి సాధించిన పురోగతిని సమీక్షించడంపై.. తాను ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో సమావేశం కానున్నట్టు తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్

## కేసులో కీలక పరిణామం..



2

తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ వేగవంతం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్టేట్‌మెంట్‌ను ఈరోజు(శనివారం) అధికారులు రికార్డ్ చేశారు. 2023 ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాప్ అయినట్లు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన విషయాన్ని పోలీసులు దర్యాప్తులో భాగంగా నమోదు చేసుకున్నారు. ఈ మేరకు సిట్ బృందం ఆయన నివాసానికి వెళ్లి వివరణ తీసుకుని స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది.



2

## అభిషేక్ నివాసంలో పోలీసుల అర్ధరాత్రి తనిఖీలు

తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి.

### మీనాక్షి నటరాజన్‌పై

## ఎలాంటి కేసు లేదు



2

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.

### వీబీజీ రాంజీ స్కీంపై

## కేంద్రానికి వ్యతిరేకంగా లేఖ రాస్తాం :మంత్రి సీతక్క

2



కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు.

2



## పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ అవార్డు

### 'సర్' పేరుతో అసలైన ఓట్లను

## తొలగిస్తే ఊరుకోం.. కేటీఆర్ వార్నింగ్

**రాజన్న సిరిసిల్ల,**

తెలంగాణలో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. 'సర్' ప్రక్రియను బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (శనివారం) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్‌లాగా దొంగ ఓట్లతో గెలవాలని తాము అనుకోమని కేటీఆర్ తేల్చిచెప్పారు. రైతుభరోసా వేయకుండా రేవంత్‌రెడ్డి సర్కార్ రైతన్నలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. 420 హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించారని ఎద్దేవా చేశారు. 'సర్' పేరుతో దొంగ ఓట్లతో అసలైన ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.



# వారం రోజుల విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోదీ..

## ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ

## ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం

## ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశం

## పర్యటనను ఓ చరిత్రాత్మక మైలురాయి

## గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపైనా గళం విప్పుతుంది'

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఫ్రాన్స్, స్లోవేకియాల వారం రోజుల పర్యటనకు శనివారం బయలుదేరారు. అక్కడ ఆయన జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడం సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారతదేశ వ్యూహాత్మక దార్శనికతలో ఫ్రాన్స్‌ను ఓ కీలక భాగస్వామిగా అభివర్ణించారు. ఈ ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతీకరించినప్పటి నుంచి సాధించిన పురోగతిని సమీక్షించడంపై.. తాను ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం కానున్నట్టు తెలిపారు. ఈ భేటీలో ఇరు దేశాధినేతలు పలు ప్రధాన ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఫ్రాన్స్ పర్యటన అనంతరం.. స్లోవేకియాలో పర్యటించనున్నారు ప్రధాని మోదీ. 1993లో ఆ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఓ భారత ప్రధానమంత్రి అక్కడ పర్యటించడమిదే తొలిసారి కావడం విశేషం. స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, ప్రధాని రాబర్ట్ ఫికోలను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. పెరుగుతున్న ద్వైపాక్షిక సంబంధాలలో ఈ పర్యటనను ఓ చరిత్రాత్మక మైలురాయిగా ఆయన అభివర్ణించారు. ఎవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సమావేశంలో భారత్ పాల్గొనడాన్ని మోదీ ప్రస్తావిస్తూ.. వరుసగా ఎనిమిదో సారి ఆహ్వానం అందడం గొప్ప అవకాశంగా భావించారు. దీంతో భారత్‌పై దాని అంతర్జాతీయ భాగస్వాములు ఉంచిన విశ్వాసం, ప్రపంచవ్యాప్తంగా భారత్ విస్తరిస్తున్న ప్రభావాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. 'జీ7లో భారత్ తన వాదనను మాత్రమే వినిపించదు. గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపైనా గళం విప్పుతుంది' అని చెప్పుకొచ్చారు మోదీ.



# భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు బ్రేక్.. భద్రతా అనుమతులపై కేంద్రం సమీక్ష

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కి సంబంధించిన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవల ప్రారంభానికి భారత్‌లో మరింత సమయం పట్టే పరిస్థితి కనిపిస్తోంది. సంస్థకు అవసరమైన తుది భద్రతా అనుమతులను కేంద్ర హోంశాఖ తాత్కాలికంగా నిలిపివేసింది. దీంతో భారత్‌లో స్టార్‌లింక్ కమర్షియల్ సేవల ప్రారంభంపై అనిశ్చితి నెలకొంది. ఇటీవల ఇరాన్ యుద్ధం నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో స్టార్‌లింక్ టెర్మినల్స్ వినియోగంపై వచ్చిన నివేదికలు భారత భద్రతా సంస్థల్లో ఆందోళనకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో దేశ భద్రత, సార్వభౌమాధికారం, నిఘా వ్యవస్థల పరిరక్షణకు సంబంధించి స్టార్‌లింక్ పూర్తిస్థాయిలో భారత నిబంధనలకు కట్టుబడి ఉంటుందా అనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ముఖ్యంగా విదేశీ ప్రభుత్వాలు లేదా అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం వల్ల సేవల నిర్వహణలో మార్పులు వస్తే, భారత ప్రభుత్వానికి అవసరమైన నియంత్రణ, పర్యవేక్షణ అధికారాలు ఉంటాయా అనే అంశాలపై అధికారులు సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. అయితే, ఇరాన్‌కు సంబంధించిన వివాదాలపై వస్తున్న వార్తలను స్టార్‌లింక్ ప్రతినిధి లారెన్ డ్రేయర్ ఖండించారు. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. భారత్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'బెస్పోక్ డిప్లాయ్‌మెంట్ మోడల్' సిద్ధం చేశామని, భారత భద్రతా అవసరాలకు అనుగుణంగా సేవలను అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. భద్రతా అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండటంతో శాటిలైట్ స్పెక్ట్రమ్ ధరల నిర్ణయానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ ప్రక్రియ కూడా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. దీనిని శాటిలైట్ కమ్యూనికేషన్ రంగంలో కీలక అంశంగా భావిస్తున్నారు. ఏడాది క్రితమే '+పీూజూ' లైసెన్స్ వచ్చినా.. కమర్షియల్ సేవల కోసం ఇంకా వేచిచూడాల్సిందేనని అధికారులు తెలిపారు. దీంతో వినియోగదారులు, టెలికాం రంగం ఎదురుచూస్తున్న స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలు మరికొంత కాలం ఆలస్యమయ్యే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# అస్సాంలో కూలిన ఐఏఎఫ్ ఏఎన్-32 విమానం.. ఐదుగురి మృతి

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అస్సాంలోని జోర్హాట్ రౌరియా విమానాశ్రయంలో భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 విమానం కూలిపోయింది. ఈ ఘటనలో పైలట్ సహా ఐదుగురు మృతిచెందినట్టు అధికారులు వెల్లడించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఎగువ అస్సాంలోని వ్యూహాత్మకంగా ముఖ్యమైన వైమానిక స్థావరం సమీపంలో ఈ ప్రమాదంలో జరిగినట్టు అధికారులు భావించారు. విమానాన్ని ల్యాండ్ చేసేందుకు యత్నిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం అనంతరం విమానంలో మంటలు చెలరేగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటనాస్థలం నుంచి దట్టమైన పొగలు ఎగసిపడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమాచారం అందుకున్న రక్షణ సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఏఎన్-32 గురించి.. ఇది 1980లలో అభివృద్ధి చేసిన సోవియట్ కాలంనాటి డబుల్ ఇంజిన్ టర్బోప్రాప్ రవాణా విమానం. ప్రస్తుతం భారత వైమానిక దళంలో సుమారు 105 ఏఎన్-32 విమానాలు సేవలందిస్తున్నాయి. వీటిలో 35 విమానాలను ఉక్రెయిన్‌కు చెందిన సంస్థ ద్వారా ఆధునికీకరించగా, మిగిలిన వాటిని దేశీయంగా అప్‌గ్రేడ్ చేస్తున్నారు. అయితే.. ఈ విమానాలు పాతబడుతుండటంతో వీటి స్థానంలో కొత్తవాటిని సమకూర్చుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భారత వైమానిక దళం(×ూఖీ) కోసం అలాంటి విమానాలను సుమారు 60 వరకు కొనుగోలు చేసే అవకాశముంది. దీనికి రక్షణ సేకరణ మండలి(ణూజ), భద్రతా కేబినెట్ కమిటీ(జజూ)ల ఆమోదం పొందాల్సి ఉంటుంది.

# స్పీకర్ వద్దకు రెబల్ ఎంపీలు.. అధిష్ఠానం అప్రమత్తం.!

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్(ుపీజ)లో నెలకున్న అంతర్గత సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ పార్టీకి చెందిన 19 మంది లోక్‌సభ సభ్యులు తమదే అసలైన టీఎంసీ వర్గమని ప్రకటిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి గుర్తింపు కోరేందుకు సిద్ధమౌతున్నారు. పార్టీ అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఈ పరిణామం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ తిరుగుబాటు వర్గానికి నాయకత్వం వహిస్తున్న కూచ్ బెహార్ ఎంపీ జగదీశ్ చంద్ర బర్మా బసునియా ఇప్పటికే స్పీకర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. టీఎంసీ లోక్‌సభ సభ్యుల్లో తమకు మూడో వంతు మద్దతుందని వాదిస్తున్న తిరుగుబాటు వర్గం.. తమ బృందాన్నే అసలైన టీఎంసీగా గుర్తించాలని సభాపతిని కోరనున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఎన్‌డీఏకు మద్దతిచ్చే అవకాశాలపైనా చర్చలు జోరందుకున్నాయి. అయితే.. తిరుగుబాటు ఎంపీల వాదనకు చట్టపరమైన బలం లేదని పలువురు టీఎంసీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం కూడా ఈ వాదన సరైంది కాదన్నారు. 91వ రాజ్యాంగ సవరణ ప్రకారం, శాసనసభ లేదా పార్లమెంటులో విడిపోతూ ప్రత్యేక వర్గంగా ఏర్పడి గుర్తింపు పొందే అవకాశం లేదని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం.. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం కనీసం మూడింట రెండొంతుల మంది సభ్యులు మరో రాజకీయ పార్టీలో విలీనమైనప్పుడే అనర్హత నుంచి రక్షణ లభిస్తుందని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై టీఎంసీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తిరుగుబాటు ఎంపీలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్న అంశంపై కీలక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలు పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి కొత్త సవాలుగా మారాయి.

# అభిషేక్ నివాసంలో పోలీసుల అర్ధరాత్రి తనిఖీలు

కోల్‌కతా: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి. సోదాల అనంతరం పోలీస్ టీమ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఆశచూపి కొందరి నుంచి సుమిత్ రాయ్ డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ఈ సోదాలు జరిపినట్టు చెబుతున్నారు. పోలీసుల తనిఖీలపై అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. పోలీసులు వచ్చినప్పుడు తన ఇంటికి తాళం వేసి ఉందని, తాళాలు పగులగొట్టి మరీ సోదాలు జరిపారని చెప్పారు. 'నా ఇల్లు మొత్తం గాలించారు. ఆయనను (సుమిత్ రాయ్) నేను దాచిపెట్టానో లేదో దర్యాప్తు ఏజెన్సీని అడగండి' అని మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

### సీఐడీ నోటీసు

దీనికి ముందు శుక్రవారంనాడు అభిషేక్ బెనర్జీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే ప్రకటనలు చేసిన ఆరోపణలపై జూన్ 16న తమ ముందు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొంది. నేరుగా నోటీసులు అందజేసేందుకు అభిషేక్ నివాసానికి సీఐడీ టీమ్ వెళ్లింది. అయితే ఆ సమయంలో ఆయన అక్కడ లేకపోవడంతో సుమారు రెండు గంటల వేచి చూసిన అధికారులు కార్యాలయంలోని ఉద్యోగులకు నోటీసు అందజేసి వెళ్లిపోయారు. అభిషేక్ వ్యాఖ్యలపై బాగుయాటి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కావడంతో సైబర్ క్రైమ్ పోలీసులు తొలుత విచారణ జరిపారు. అనంతరం కేసును సీఐడీకి అప్పగించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

## మంత్రి తుమ్మల స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన సిట్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ వేగవంతం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్టేట్‌మెంట్‌ను ఈరోజు(శనివారం) అధికారులు రికార్డ్ చేశారు. 2023 ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాప్ అయినట్లు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన విషయాన్ని పోలీసులు దర్యాప్తులో భాగంగా నమోదు చేసుకున్నారు. ఈ మేరకు సిట్ బృందం ఆయన నివాసానికి వెళ్లి వివరణ తీసుకుని స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై జరుగుతున్న విచారణలో ఇది కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై సిట్ అధికారులు విస్తృతంగా ఆధారాలు సేకరిస్తున్నారు. అదే సమయంలో ఈ కేసులో మరికొంతమంది కీలక నేతలకు కూడా నోటీసులు జారీ చేశారు. ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్‌లకు సిట్ అధికారులు నోటీసులు పంపించారు. ఈరోజు విచారణకు హాజరుకావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగం పాత్రపై కూడా విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే పలు సాంకేతిక ఆధారాలు, కాల్ డేటాతో తదితర వివరాలను సిట్ అధికారులు సేకరిస్తున్నారు. ఈ కేసు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో మరికొంతమంది కీలక వ్యక్తుల విచారణ జరిగే అవకాశం ఉందని సిట్ అధికారులు తెలిపారు.

# మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి కేసు లేదు: పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని కుట్రకు పూనుకున్నారని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు. మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.




# వీబీజీ రాంజీ స్కీంపై కేంద్రానికి వ్యతిరేకంగా లేఖ రాస్తాం: మంత్రి సీతక్క

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

: కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క (ువశ్రీఖఅస్త్రుఖఖ వీఱఅఱర్‌వతీ ూవవ్ష్ట్రుఎన్ఖు) పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క ఈరోజు (శనివారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

### కేబినెట్‌లో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం..

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంభిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతామని తెలిపారు. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదు..పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హామీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందుకే ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి కూలీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామని అన్నారు. అందుకనుగుణంగా జరిగే నష్టాన్ని రాష్ట్రం తరుపున భర్తీ చేసేందుకు ముసాయిదా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చర్చించిన తర్వాత నూతనపథకం అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ అవార్డు

హైదరాబాద్,

పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలకు గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు' వరించింది. 2025-26 సంవత్సరంలో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరుకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ అవార్డును అందుకోవాల్సిందిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ ఈ అవార్డును అందుకోనున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరుగనుంది. వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు ధ్రువీకరణ సేవలకే ఈ గుర్తింపు లభించింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానం.. తెలంగాణ పోలీసులకు జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రజా కేంద్రిత సేవలు, సమర్థవంతమైన పనితీరుకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. ఈ ఘనత దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలకు ఈ అవార్డు ప్రేరణగా నిలవనుంది.

అరుణ్ సమాచారమ్

## మామిడిపల్కు అక్కా చెల్లెళ్ల మృతి ఘటన

### సమగ్ర దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,

మామిడి పండ్లు తిని అక్కాచెల్లెళ్ల మృతి ఘటనపై నారాయణగూడ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. మామిడి పండ్లు తిని భువనేశ్వరి(17), సంధ్య(10) తీవ్ర అస్వస్థకు గురై.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. కర్ణాటక బీదర్ వాసులు వైజినాథ్, ఇందుమతి దంపతులు కొన్నాళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. ఇందుమతి బంధువు రేణుక ఈనెల జలమండలి వద్ద రెండు కేజీల మామిడి పండ్లను కొనుగోలు చేసింది. ఆ పండ్లను ఇందుమతి, ఆమె నలుగురు కుమార్తెలు తిన్నారు. ఆపై వారంతా వాంతులు, విరోచనాలతో తీవ్ర అస్వస్థకు గురయ్యారు. చికిత్స పొందుతూ అక్కాచెల్లెళ్లు భువనేశ్వరి(17), సంధ్య(10) మృతి చెందగా.. మిగిలిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి మామిడి పండ్లు తొందరగా మగ్గేందుకు వినియోగించే రసాయనాలు కారణమా?... లేక ఇతర పదార్థాల వల్ల జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, వైద్యుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఫుడ్, ఫ్రూట్ నమూనాలను సేకరించిన అధికారులు.. పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. గత నెలలో ఛత్తీస్‌గఢ్ జాంజ్ గిరి-చంపా జిల్లాలో పుచ్చకాయ తిని 15 ఏళ్ల బాలుడు మరణించగా, మరో ముగ్గురు పిల్లలు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో వరుస ఘటనలతో మామిడి పండ్లు, పుచ్చకాయలు కొనాలంటే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో సమగ్ర దర్యాప్తు చేపట్టామని కమిషనర్ సజ్జన్నార్ తెలిపారు.

## స్కూలు డ్రెస్సుల కుంభకోణం

### వివరాలు వెల్లడించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

హైదరాబాద్,

స్కూల్ డ్రెస్సులను కూడా మహిళా సంఘాలకు అప్పగిస్తామని గతంలో సిఎం ప్రకటించినట్లు సమాచారం. వారికి ఈ పని అప్పగిస్తే మరింత మంచి ఫలితం వస్తుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ కాంట్రాక్టును గుజరాత్ కంపెనీకి అప్పగించారని విపక్ష నేత హరీష్ రావు చేసిన ఆరోపణలపై నిజాలు వెలుగు చూడాల్సి ఉంది. గుజరాత్ కాంట్రాక్టర్ల పేరుతో విద్యాశాఖలో రూ.2000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. కాంట్రాక్టులు, కమీషన్ల కోసమే పాఠశాలల పునఃప్రారంభం వాయిదా వేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్స్ కుట్టే బాధ్యత చేనేత కార్మికులకు, షూ, బెల్టుల తయారీ దళిత కుటుంబాలు బతకాలని లిడ్ క్యాప్‌కు ఇచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం వాటిని సెంట్రలైజ్ చేసి.. గుజరాత్ కాంట్రాక్టర్‌కు అప్పగించారని మండిపడ్డారు. ఆ గుజరాత్ కాంట్రాక్టర్ నుంచి ఇంతవరకు బట్టలు రాలేదని, 7 లక్షల మంది గురుకుల విద్యార్థులకు ఇవ్వాల్సిన బ్యాగులు, డ్రెస్సులు, బెల్టులు, పుస్తకాలు ఏవీ అందలేదన్నారు.

## టిఎంసి మాజీ ఎంపికి అతివాద సంస్థలతో సంబంధాలు

### అహ్మద్ హసన్‌పై దర్యాప్తునకు రెబల్ ఎంపి కకోలీ ఘోష్ డిమాండ్

కోల్‌కతా,

తృణమూల్ కాంగ్రెస్ రెబల్ ఎంపీ కకోలీ ఘోష్ ఆ పార్టీ మాజీ ఎంపీపై సంచలన ఆరోపణలు చేశారు. తృణమూల్ మాజీ రాజ్యసభ ఎంపీ అహ్మద్ హసన్ ఇమ్రాన్‌కు బంగ్లాదేశ్‌కు చెందిన అతివాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఈ మేరకు పశ్చిమబెంగాల్ సీఎం సువేందు అధికారికి లేఖ రాశారు. ఇమ్రాన్‌కు బంగ్లాదేశ్ సంస్థలతో సంబంధాలు ఉండొచ్చని పలు మీడియా నివేదికలు చేసిన బహిరంగ ఆరోపణలను ఘోష్ తన లేఖలో ప్రస్తావించారు. టీఎంసీ హయాంలో చికెన్ నెక్ కారిడార్ తో సహా కొన్ని సున్నితమైన ప్రాంతాలలో భారత సైన్యం, సరిహద్దు భద్రతా దళంఅభ్యర్థించిన భూమిని కేటాయించకపోవడం పైనా పలు అనుమానాలు లేవనెత్తారు. వీటిపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. రెబల్ ఎమ్మెల్యే రితబ్రత టీఎంసీలో తిరుగుబాటు లేవనెత్తిన అంశంతో తమకేమీ సంబంధం లేదని కకోలీ ఘోష్ పేర్కొన్నారు. ఆయన అసెంబ్లీలో ఉంటే తాను పార్లమెంట్‌లో ఉన్నానని అన్నారు. రెండు వర్గాలు వేర్వేరు రాజకీయ లక్ష్యాలను అనుసరిస్తున్నాయన్నారు. ఇటీవల లోక్‌సభలోని 20 మంది టీఎంసీ ఎంపీలు ఎన్డీయేకు మద్దతిస్తున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే. వారు స్పీకర్‌కు రాసిన లేఖ నేడు జాతీయమీడియా చేతికి వచ్చింది. దీంతో రెబల్ ఎంపీలలో కకోలీ ఘోష్, శతాబ్ది రాయ్, భారత మాజీ క్రికెటర్, ఎంపీ యూసుఫ్ పఠాన్, నటి సయోనీ ఘోష్, నటుడు శత్రుఘ్న సిన్హా మొదలైన కీలక నేతలు ఉన్నట్లు వెల్లడయ్యింది.

## రప్పా..రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు

### రెడ్‌బుక్ తనపని తను చేసుకుంటూ పోతుంది

### రాయలసీమను రాయల్ సీమగా మార్చాం

### మనది గూగుల్ అయితే..వారిది గొడ్డలి

### తిరుపతి సభలో మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు

తిరుపతి,

కూటమి పాలనలో జేసీబీలు, దాడులు, హత్యలు, బూతులు లేవని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ నమ్మకం, సంక్షేమంపై తిరుపతి దామినీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాటి సీఎంను హెచ్చరించామని.. దేవుడితో పెట్టుకుంటే పరిస్థితి ఏంటో ఇవాళ అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాయలసీమ అంటే ఎన్టీఆర్‌కు చాలా ప్రేమ అని తెలిపారు. నాడు కరువు వస్తే జోలె పట్టుకుని సీమ ప్రజలను ఆదుకున్నారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. రాయలసీమను రాయల్‌సీమగా మార్చామని మంత్రి చెప్పారు. రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి సీబీఎన్ అని కొనియాడారు. గొడ్డలి పార్టీ అరాచక పాలన చూశామన్నారు. టీడీపీ జెండా లేకుండా చేస్తామని నాడు వైసీపీ నేతలు ప్రగల్భాలు పలికారని.. ఇవాళ ప్రజలే వైసీపీ జెండా పీకేసి టీమ్ 11 తీర్పు ఇచ్చారని సెటైర్ విసిరారు. వైసీపీ అరాచకాలు చూస్తూ ఊరుకోమని.. రెడ్‌బుక్ దాని పని అది చేసుకుంటూపోతుందని స్పష్టం చేశారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. 'మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. మనది ఫైటర్‌జెట్.. వాళ్లది ఫ్యాక్షన్. మనది కియా.. వాళ్లది కిడ్నాప్. మనది క్రెడిబిలిటీ.. వాళ్లది క్రిమినాలిటీ' అంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. 'ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ అన్న' అని పేర్కొన్నారు. తనకు సొంత అన్న లేని లోటును పవన్ అన్న తీర్చారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంతో పోలిస్తే పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. 'ఇప్పుడు ఏపీలో బూతులు లేవు, జేసీబీలు లేవు. అక్రమాలు, దౌర్జన్యాలు కనిపించడం లేదు. ప్రజలకు రెండేళ్లుగా స్వాతంత్య్రం లభించింది' అని పేర్కొన్నారు. గతంలో తాను చేపట్టిన పాదయాత్రలో దేవుడితో పెట్టుకోవద్దు అని చెప్పానని, ఆ మాటలను పట్టించుకోకుండా వ్యవహరించిన వారి పరిస్థితి ఇప్పుడు అందరికీ కనిపిస్తోందని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్.. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. వైసీపీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన లోకేష్.. 'టీడీపీ జెండా లేకుండా చేస్తామని చెప్పారు. కానీ ప్రజలే వారి జెండాను పీకేశారు' అని అన్నారు. ప్రస్తుతం కొందరు 'రప్పారప్పా' అంటూ హెచ్చరికలు చేస్తున్నారని.. అయితే తాము చూస్తూ కూర్చోమన్నారు. రెడ్ బుక్ తన పని తాను చేసుకుంటూ పోతుందని హెచ్చరించారు. అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి మధ్య తేడాను వివరిస్తూ నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నాం

### సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి

### ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం

### తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదు

### వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చిన కేంద్రం

### పోలవరం, అమరావతి,రైల్వేజోన్ తదితర ప్రాజెక్టులకు చేయూత

### జగన్ విధ్వంసంతో రాష్ట్రం అధోగతి పాలయ్యింది

### రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమంపై తిరుపతి సభలో చంద్రబాబు

తిరుపతి,

స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నామని తెలిపారు. సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి.. ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసు, ఆసుపత్రులను కూడా తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కేంద్రమంత్రులు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించిందని చెప్పుకొచ్చారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్ అంశాల్లో కేంద్ర సహకారం దక్కిందన్నారు. అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎక్కడా లేనివిధంగా ఏపీలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశామని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నట్లు తెలిపారు.

అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నామన్నారు. రైతులు, గీత కార్మికులు, వడ్డెర్లు, చేనేతలు సహా అన్ని వర్గాలను ఆదుకున్నామని తెలిపారు. పి4 ప్రయోగంతో ఆర్థిక అసమానతలను తగ్గించామన్నారు. నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా.. రెండేళ్లయింది. రాష్ట్రాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విభజన వల్ల కొంత నష్టపోతే.. గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు.. రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చాం. ఈ ఏడాది
కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి.. శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతాం. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా అనేక విషయాల్లో కేంద్రం అండగా నిలిచింది. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ భరోసా.. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం అన్నారు. గిట్టుబాటు ధర లేకపోతే రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గిస్తున్నాం. ఓటమి ఎరుగని నాయకుడు నరేంద్రమోదీ. గుజరాత్, ఢిల్లీలో మోదీ అనేక కార్యక్రమాలు చేయగలిగారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధివైపు దూసుకెళ్లిందని సీఎం అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని గెలిపిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ప్రజలను కోరామని తెలిపారు. 2024లో 57 శాతం ఓట్ షేర్.. 94 శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని చెప్పుకొచ్చారు. 2024లో రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకున్నారని అన్నారు. తన రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలైందన్నారు. రాష్ట్రం, దేశం బాగుండాలని కోరుకునే వ్యక్తి పవన్ అని చంద్రబాబు వెల్లడించారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని సీఎం విమర్శించారు. ప్రజా వేదిక కూల్చివేతతో జగన్ అరాచక పాలన మొదలైందని అన్నారు. కేంద్ర పథకాలు, సాగునీటి ప్రాజెక్టులను పక్కన పడేశారని మండిపడ్డారు. అప్పులు, అరాచకాలు, ఆర్థిక విధ్వంసం తప్ప జగన్ చేసిందేమీలేదని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. కేసులు, జైళ్లతో చీకటి పాలన సాగించారని దుయ్యబట్టారు. అలాంటి దశలో నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఏపీలో చీకటి పాలన పోయి.. ప్రజాపాలన వచ్చిందన్నారు. 21వ శతాబ్దం ప్రధాని మోదీదే అని సీఎం స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశానికి మోదీ ఆత్మస్థైర్యం ఇచ్చారన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. మోదీ పాలనలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడించారు. పుట్టపర్తిలో ఐదో తరం ఫైటర్‌జెట్ తయారుకాబోతోందన్నారు. తిరుపతిలో బుల్లెట్ ఫ్యాక్టరీ వస్తోందని, రాయలసీమ ఇప్పుడు బంగారుసీమ కాబోతోందన్నారు. వచ్చే నెలలో రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. జొన్నవాడలో బంగారం వెలికితీస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్‌పై దృష్టి సారించినట్లు చెప్పారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నామని తెలిపారు. రూ.లక్ష కోట్లతో రాయలసీమ ముఖచిత్రాన్ని కాపాడతామన్నారు. కల్యాణి డ్యామ్‌కు ఈ ఏడాది



నీళ్లు తీసుకొస్తున్నామన్నారు. 3 రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. '3 రాజధానులు కాదు.. 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం' ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఈసభలో పాల్గొన్నారు.

# ప్రజలు అధికారంతో పాటు .. అతి పెద్ద బాధ్యత అప్పగించారు

### ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశ

### గ్రామాల అభివృద్ధితోనే దేశం బలపడుతుంది

### సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం కావడం మేలు

### సమిష్టి కృషితోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం

### యువత ఆశయాలు, అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి

### రెండేళ్ల విజయోత్సవంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

తిరుపతి,

ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారని చెప్పారు. ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమిష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. గ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్.. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరి భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు గ్రామ పంచాయతీల స్థాయిలోనే జరగాలని అన్నారు. గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలు మండల, జిల్లా లేదా ఎమ్మెల్యే స్థాయికి వెళ్లకుండా స్థానికంగానే పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రతి చిన్న సమస్య కూడా ఎమ్మెల్యేల వద్దకు వెళ్తోందని, రాష్ట్రంలో ఉన్న వందలాది స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలను బలహీనపరిచి, మొత్తం వ్యవస్థను ఎమ్మెల్యేల చుట్టూ కేంద్రీకరించడం సరికాదన్నారు. వ్యవస్థలు బలహీనపడితే కులాలు, ప్రాంతీయ భావాలు బలపడతాయని



హెచ్చరించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమిష్టి ప్రయత్నాలు ఫలించాయని పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చిందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజలు మౌనంగా ఉన్నా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024 ఎన్నికలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితమని పవన్ అభిప్రాయపడ్డారు. అధికారం పంచుకోవడం కోసం కాకుండా బాధ్యతను పంచుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగానే గ్రామ స్వరాజ్యం, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ కేవలం 21 సీట్లకే పరిమితమైందంటూ విమర్శలు చేశారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ రోజు తాము చేసిన రాజకీయ త్యాగమే కూటమి విజయానికి పునాది అయిందని అన్నారు. తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలంటే కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలని సూచించారు. గ్రామాలకు నిర్ణయాధికారం, బాధ్యతలు పూర్తిస్థాయిలో చేరాయా అనే అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించినప్పుడు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి, జాతీయ పండుగలు నిర్వహించడానికి కూడా నిధులు లేవని అధికారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితిని 'బ్రోకెన్ గవర్నెన్స్'గా అభివర్ణించారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# తృణప్రాయమైన తృణమూల్

**పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయం పొందిన తరువాత కేవలం 27 రోజుల్లోనే ఆ పార్టీలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. దాదాపు 60 మందికిపైగా ఎంఎల్ఎలు తిరుగుబాటు చేసి పార్టీని చీల్చడానికి ప్రయత్నించడంతో మమతాబెనర్జీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో టిఎంసిని ఏ విధంగా కాపాడుకోవాలో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలా లేక ఒంటరి పోరాటం చేయాలా అన్నసందిగ్ధంలో పడ్డారు. దేశరాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఓటమి బాధలో ఉన్న పార్టీని అతితక్కువ వ్యవధిలోనే అంతర్గత నాయకులు తృణమూల్‌ను 'తృణప్రాయం' చేయగలిగారు.**

మమతా బెనర్జీపై కానీ లేదా ప్రభుత్వంపై కానీ ఏనాడూ అసంతృప్తి వ్యక్తం చేయని ఇద్దరు (రితబ్రత బెనర్జీ, సందీప్ సాహా) అనూహ్యంగా టిఎంసిని చీల్చడం భారత చీలిక రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం. వ్యతిరేకిస్తూ దాదాపు 58మంది ఎంఎల్ఎలు తమకుతాము అసలైన టిఎంసిగా ప్రకటించుకున్నారు. పార్టీలో సీనియర్ నాయకుడు, బహిష్కృత ఎంఎల్ఎ రితబ్రత బెనర్జీని కొత్త ప్రతిపక్ష నేతగా నియమించాలని కోరుతూ స్పీకర్‌కు లేఖ సమర్పించారు. బిజెపి ప్రభుత్వానికి అసెంబ్లీలో రెండింట మూడొంతుల మెజార్టీ ఉండగా, ఈ టిఎంసి ఎంఎల్ఎల మద్దతు వల్ల వచ్చే ప్రయోజనం అంటూ ఏదీ లేదు. అయినాసరే బలమైన ప్రతిపక్షాల నుండి, ఎలాంటి ఒత్తిడి, ఇబ్బంది లేకుండా దేశంలో బహుళ పక్షాల ప్రజాస్వామ్యం ఎంతో విజయవంతంగా, సజీవంగా కొనసాగుతోందని బిజెపి ప్రచారం చేసుకునేందుకు అవకాశం కలుగుతోంది. రితబ్రత బెనర్జీ ఒకప్పుడు సిపిఎంలో ఉండేవారు. తరువాత టిఎంసిలో చేరి, తాజాగా ఆ పార్టీపై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. టిఎంసిలో రితబ్రత కొత్తగా చేరినప్పటికీ, పార్టీ నాయకుల్లో ప్రఖ్యాత నాయకుడు కానప్పటికీ, ఇతర 57 మంది కొత్త ఎంఎల్ఎలను ఎలా తన చెప్పుచేతల్లో ఉంచుకోగలిగారన్నది ప్రశ్న. ఒంటెత్తు పోకడలపై పార్టీలో సీనియర్, కొత్త ఎంఎల్ఎలలో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నమాట వాస్తవం. వీరిలో చాలా మంది ఇడి లేదా సిబిఐ దర్యాప్తులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి వారు కేంద్రంలోని బిజెపికి వ్యతిరేకంగా నిలబడకుండా, టిఎంసిలోనే బలమైన మూడవ కూటమిని ఏర్పాటు చేసి తమనుతాము రక్షించుకోవాలని భావిస్తున్నారు. ఇక లోక్‌సభలో ఉన్న 28మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపిల్లో దాదాపు 20మంది ఎంపిలు మమతా బెనర్జీ నాయకత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్‌కు మద్దతు ప్రకటించాలని చూస్తున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నాయకత్వ శైలిపట్ల అసంతృప్తితో ఉన్న వీరు పార్లమెంట్‌లో ప్రత్యేక భాగంగా ఏర్పడాలని చూస్తున్నారు. తాజాగా అభిషేక్‌పై తృణమూల్ ఎంపి కల్యాణ్ బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ఈనేపథ్యంలో దీదీకి 'మాతో ఉంటారా? లేక అభిషేక్ వెంట ఉంటారా?' అని అల్టిమేటమ్ జారీ చేయడం గమనార్హం. తాను మమతా దీదీ వెంటే ఉన్నానని, కానీ ఆమె ఎవరి పక్షంలో ఉన్నారో తేల్చుకోవాలని కల్యాణ్ బెనర్జీ వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ సీనియర్లను గౌరవించలేని అభిషేక్ వల్లనే పార్టీ నాశనమవుతోందని విమర్శించారు. తాజాగా రాజ్యసభ సభ్యత్వానికి మరో టిఎంసి ఎంపి ప్రకాశ్ బరైక్ రాజీనామా చేశారు. వారం రోజుల వ్యవధిలో రాజ్యసభకు రాజీనామా చేసిన మూడో టిఎంసి ఎంపి ఈయన. దీంతో ఎగువ సభలో తృణమూల్ ఎంపిల బలం పదికి తగ్గింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం పార్టీలో చీలిక రావాలంటే కనీసం మూడింట రెండొంతుల మంది సభ్యులు వేరే పార్టీలో విలీనం కావలసి ఉంటుంది. ఎంపిలుండగా, ఈ నిబంధనను అధిగమించడానికి కనీసం 19 మంది ఎంపిల మద్దతు అవసరం. తిరుగుబాటు వర్గం మొత్తం 20మంది ఎంపిల మద్దతు ఉందని చెబుతుండగా, దీనిపై అధికారిక స్పష్టత రావలసి ఉంది. అదెప్పుడు జరుగుతుందో చూడాలి. టిఎంసి తిరుగుబాటు ఎంపిల మద్దతు ఎన్‌డిఎ ప్రభుత్వానికి లభిస్తే చాలావరకు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని అంశాలు కలిసి వస్తాయి. గతంలో అవసరమైన మెజారిటీ లేక పార్లమెంట్‌లో



డీలిమిటేషన్ బిల్లు వీగిపోయింది. ఇప్పుడు టిఎంసి చీలిపోవడం, డిఎంకెతో బిజెపి జరుపుతున్న చర్చల ఫలితంగా నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశం కేంద్ర ప్రభుత్వానికి చేజిక్కింది. లోక్‌సభ రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. ఈ బిల్లు కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) సైతం నివేదికను సిద్ధం చేస్తోంది. టిఎంసి ఎంపిలు బిజెపికి మద్దతు ఇస్తే ఈ కీలక బిల్లు ఆమోదం పొందడం సులభం అవుతుంది. లోక్‌సభలో పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ రాజ్యాంగ సవరణ చేయడానికి ఎన్‌డిఎ పాలక వర్గానికి ఇంకా రెండింట మూడొంతుల మెజార్టీ అవసరం. టిఎంసి చీలిక ద్వారా సుమారు 20 మంది ఎంపిల మద్దతు లభిస్తే ఎన్‌డిఎ బలం 300 మార్కును దాటి కఠినమైన బిల్లులను కూడా ఆమోదించుకునే అవకాశం లభిస్తుంది. డీలిమిటేషన్‌తో మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టే బిజెపి ప్రతిపాదనను ఇండియా కూటమి సభ్యులు సఖ్యతతో అడ్డుకోగలిగారు. కానీ ఇప్పుడు ఇండియా కూటమిలో ఆ సఖ్యత కనిపించడం లేదు.

# చినుకు పడితే భాగ్యనగరం వణుకు!

## విస్తరిస్తున్న వాహన వరద, అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థతో ఈసారి ముంచుకొస్తున్న 'గ్రిడ్‌లాక్' ముప్పు

**హైదరాబాద్ బ్యూరో, జూన్ 14,(సమాచార యోగి న్యూస్):**

భానుడి భగభగల నుంచి ఉపశమనం కలిగిస్తూ వానాకాలం అయితే వచ్చేసింది కానీ, హైదరాబాద్ నగరానికి మాత్రం ఇప్పుడే ముచ్చెమటలు పడుతున్నాయి. ఆకాశంలో మబ్బులు కమ్మితే చాలు ఎక్కడ నగరం స్తంభించిపోతుందోనని జనం గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతేడాది భారీ వర్షాలతో నగరం అతలాకుతలమైన విషయం విదితమే. అయితే, ఈ ఏడాది పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారబోతోందని గణాంకాలు హెచ్చరిస్తున్నాయి. విస్తరిస్తున్న జనావాసాలు, అడ్డూఅదుపూ లేని వాణిజ్య నిర్మాణాలు, వీటికి తోడు అస్తవ్యస్తంగా మారిన రహదారుల కారణంగా ఈసారి వానలు పడితే పరిస్థితి చేతులు దాటేలా కనిపిస్తోంది. నగరంలో ఏదైనా సమస్య నెలకొంటే ముందుగా అటువైపు వాహనాలను నియంత్రిస్తారు, లేకుంటే ఆ రూట్ ట్రాఫిక్ చిక్కుకుంటుంది. గత ఏడాది భారీ వర్షాలు, భయంకర ట్రాఫిక్ జామ్‌లను సృష్టించిన ప్రాంతాల్లోనే ఇప్పుడు కొత్తగా వేల సంఖ్యలో వాహనాలు వచ్చి చేరుతుండటంతో ఆందోళన మరింత ఎక్కువవుతోంది. దేశంలోనే అత్యధిక వాహనాలు అమ్ముడవుతున్న నగరాల జాబితాలో హైదరాబాద్ ప్రస్తుతం నాలుగో స్థానంలో నిలిచింది. గడిచిన వానాకాలం ముగిసినప్పటి నుంచి ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 5.35 లక్షల) కొత్త వాహనాలు నగరంలో రోడ్డెక్కాయి. దీంతో భాగ్యనగరంలో మొత్తం వాహనాల సంఖ్య దాదాపు 90 లక్షలకు చేరువైంది. నగరంలో ఉన్న వాహనాల సంఖ్యకు,



ఇక్కడి రోడ్డు నెట్‌వర్క్‌కు ఎక్కడా పొంతన లేకుండా పోయింది. వాణిజ్య ప్రాంతాల విస్తరణపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం, భారీ సముదాయాల నిర్మాణానికి అనుమతులు ఇచ్చే సమయంలో సరైన ప్రణాళికలు లోపించడం నగరానికి శాపంగా మారింది. దీనికి తోడు లోపభూయిష్టమైన పార్కింగ్ వ్యవస్థ వల్ల వాహనాలన్నీ రోడ్లపైనే నిలపాల్సి వస్తోంది. ఈ తరుణంలో భారీ వర్షాలు కురిస్తే చాలా ప్రాంతాలు గంటల తరబడి ట్రాఫిక్ బంధీ కావడం ఖాయంగా కనిపిస్తోంది.గత సీజన్లలో కేవలం వర్షాల కారణంగానే నగరం 18 సార్లు ట్రాఫిక్ బంధీ కాగా, అందులో ఆరు పర్యాయాలు పూర్తిగా స్తంభించిపోయే గ్రిడ్‌లాక్ దుస్థితి వచ్చింది. యావత్ నగరం గంటల తరబడి నరకం అనుభవించాల్సి వచ్చింది. నగరంలో ఫ్లైఓవర్లను నిర్మించేందుకు చూపిస్తున్న ఉత్సాహంలో పదో వంతు కూడా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంపై పెట్టకపోవడమే ఇందుకు అసలు కారణం. నగరంలో కేవలం 2 నుంచి 3 సెంటీమీటర్ల వానను మాత్రమే తట్టుకునే డ్రైనేజీ వ్యవస్థ ఉంది. గంట వ్యవధిలోనే 10 సెం.మీ. వాన కురిసి మెరుపు వరదలు వస్తున్నా, మన డ్రైనేజీలు మాత్రం ఇంకా పాత సామర్థ్యం దగ్గరే ఆగిపోయాయి. భారీ నిర్మాణాలకు అనుమతిచ్చే ముందే ఆ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే వ్యూహం ప్రభుత్వం వద్ద లోపించింది. ఈనెల 9న కురిసిన తొలి వానే నగర భవిష్యత్తుకు అద్దం పట్టింది. కేవలం 4 నుంచి 5 సెంటీమీటర్ల మేర కురిసిన వానకే నాలెడ్జి సిటీ, కొండాపూర్, ఐకియా జంక్షన్, మాదాపూర్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, రాయదుర్గం, మెహిదీపట్నం, సచివాలయం, ముషీరాబాద్, పాతనగరం వంటి ప్రధాన ప్రాంతాలు సాయంత్రం వేళ మూడు గంటల పాటు పూర్తిగా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయాయి. చిన్న వానకే 30 శాతం నగరం పద్మవ్యూహంలోకి వెళ్ళిపోతే, ఇక వరుసపెట్టి 10 సెం.మీ. వాన కురిస్తే నగరం రోజు మొత్తం స్తంభించాల్సిందే. ఇతర జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి నగరానికి వచ్చే వాహనాల సంఖ్య కూడా రోజురోజుకూ పెరుగుతోంది. ప్రత్యామ్నాయ దారులు అందుబాటులోకి రాకపోవడం, ఉన్న రోడ్లు కుంచించుకు పోవడంతో ఈ వర్షాకాలం నగరవాసులకు తీవ్ర పరీక్షా సమయమే కానుంది. ఇప్పటికైనా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించకపోతే పరిస్థితి చేయిదాటడం ఖాయం.

## భూముల విలువల పెంపుతో ప్రైవేట్ ల్యాండ్

# ఫైనాన్స్ దందాకు పడిన బ్రేక్

తెలంగాణలో గత కొంతకాలంగా సమాంతర బ్యాంకింగ్ వ్యవస్థగా చలామణి అయిన ప్రైవేట్ ల్యాండ్ ఫైనాన్స్ వ్యాపారానికి పూర్తిగా బ్రేక్ పడింది. ప్రభుత్వం ఇటీవల భూముల మార్కెట్ విలువలను పెంచడం, స్టాంప్ డ్యూటీలను సవరించడంతో ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. గతంలో కేవలం నమ్మకం లేదా తాత్కాలిక సేల్ డీడ్ల ఆధారంగా లక్షల్లో అప్పులు పుట్టేవి, కానీ ప్రస్తుత రిజిస్ట్రేషన్ ఫీజుల భారం వడ్డీ రేట్ల కంటే ఎక్కువగా మారడంతో ఫైనాన్షియర్లు, అప్పు తీసుకునేవారు ఈ వ్యాపారానికి దూరమవుతున్నారు. భూముల ప్రభుత్వ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, ఈ దందాను నిలిపివేయడం మినహా మరో ప్రత్యామ్నాయం లేకుండా పోయింది.గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అత్యవసరంగా పెద్ద మొత్తంలో డబ్బు అవసర మైనప్పుడు బ్యాంకులు ఇచ్చే క్రాప్ లోన్లు ఏమాత్రం సరిపోవు. బ్యాంకులు కేవలం వేలల్లోనే రుణాలు ఇవ్వడం వల్ల, లక్షల రూపాయల అవసరాల కోసం రైతులు ప్రైవేట్ ఫైనాన్షియర్లను ఆశ్రయించేవారు. ఈ వ్యాపారంలో ఫైనాన్షియర్లు భూమిని తనఖా పెట్టుకోకుండా, నేరుగా అప్పు తీసుకునే వ్యక్తి పేరు మీద సేల్ డీడ్ రాసేసుకుంటారు. అప్పు తీసుకున్న వ్యక్తి వడ్డీతో సహా డబ్బులు తిరిగి చెల్లిస్తేనే ఆ భూమిని మళ్లీ రివర్స్ రిజిస్ట్రేషన్ చేస్తారు. ఒకవేళ గడువులోగా డబ్బులు కట్టకపోతే ఆ భూమి ఫైనాన్షియర్ సొంతమైపోతుంది. ముఖ్యంగా ఎన్నికల సమయాల్లో రాజకీయాల్లో పోటీ చేసేవారు, పిల్లల పెళ్లిళ్లు లేదా ఇతర అత్యవసరాల కోసం తమ భూములను ఇలా సేల్ డీడ్ చేసి రూ. లక్షల్లో అప్పులు తీసుకోవడం ఒక అలవాటుగా మారింది.ప్రభుత్వం మార్కెట్ విలువలను సవరించకముందు ఈ వ్యాపారం జోరుగా సాగింది. గతంలో ఒక ఎకరం భూమి ప్రభుత్వ మార్కెట్ విలువ 2.75 లక్షలుగా ఉన్నప్పుడు, దానికి స్టాంప్ డ్యూటీ కేవలం 20,625 రూపాయలు మాత్రమే




ఉండేది. కానీ ప్రస్తుతం ప్రభుత్వం అదే ఎకరం భూమి మార్కెట్ విలువను 10 లక్షల రూపాయలకు పెంచడంతో, ఇప్పుడు సేల్ డీడ్ చేయాలంటే ఏకంగా 75,000 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. అప్పు తీసుకునేటప్పుడు ఒకసారి, మళ్లీ అప్పు తీర్చాక ఇంకోసారి రిజిస్ట్రేషన్ చేయాల్సి రావడంతో, కేవలం ప్రభుత్వ ఫీజుల కోసమే ఒకటిన్నర లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతోంది. ఇంత పెద్ద మొత్తంలో రిజిస్ట్రేషన్ ఫీజులు కట్టడం భారంగా మారడంతో అటు అప్పు తీసుకునేవాళ్లకు, ఇటు ఇచ్చేవాళ్లకు ఈ ప్రక్రియ కష్టతరంగా మారింది. ఈ ల్యాండ్ ఫైనాన్స్ దందా ప్రధానంగా హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న రంగారెడ్డి, మేడ్చల్, నల్గొండ, యాదాద్రి, సంగారెడ్డి, వికారాబాద్, జనగామ మరియు సూర్యాపేట జిల్లాల్లో విపరీతంగా సాగింది. గ్రామీణ ప్రాంతాల్లోని మీసేవ కేంద్రాల్లో జరిగే రోజువారీ లావాదేవీల్లో సగానికి పైగా ఇలాంటి అప్పుల కోసమే జరిగేవని క్షేత్రస్థాయి పరిశీలనలు స్పష్టం చేస్తున్నాయి. బ్యాంకులు విలువైన భూములకు కూడా తక్కువ మొత్తంలోనే రుణాలు ఇస్తుండటంతో రైతులు ప్రైవేట్ ఫైనాన్షియర్లను ఆశ్రయించాల్సి వచ్చేది. అయితే ప్రభుత్వ రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో ఈ అనధికారిక, రిస్క్‌తో కూడిన ల్యాండ్ ఫైనాన్స్ వ్యాపారానికి దాదాపు తెరపడినట్లయింది. ఇప్పటికైనా ప్రభుత్వ బ్యాంకులు భూమి అసలు మార్కెట్ విలువ ఆధారంగా రైతులకు సులభంగా మరియు పెద్ద మొత్తంలో రుణాలు అందిస్తే, సామాన్య రైతులకు ప్రైవేట్ అప్పుల బాధలు తప్పుతాయని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# అమ్ముడుపోయే పార్టీగా కాంగ్రెస్.. షబ్బీర్ అలీ సాబ్ నిజాయితీగా చెప్పిండు : కేటీఆర్

**వేములవాడ,జూన్ 14,(సమాచార యోగి న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ అమ్ముడుపోయే పార్టీగా తయారైంది.. డబ్బులు పెట్టి పదవులు తీసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వేములవాడ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. షబ్బీర్ అలీ సాబ్ నిన్న నిజాయితీగా చెప్పిండు.. కాంగ్రెస్ పార్టీలో పైసలు తీసుకొని అన్ని అమ్ముకుంటున్నరని చెప్పిండు. వాస్తవం అన్నారు.ఆనాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిరూ.50 కోట్లకు పీసీసీ అధ్యక్ష పదవి అమ్ముకుంటురని చెప్పారు. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిని అమ్ముకున్నడు కాబట్టే రాహుల్ గాంధీ కూడా ఏమీ చేయలేని అసక్తతలో ఉన్నడని కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్ ఆమె నిజాయితీగా ఉంటే రేవంత్ రెడ్డితో పాపం ఆమెకు ఏదో పంచాయతీ పడ్డది. గరీబోళ్ల ఇండ్లు కూలగొట్టకు ఇది మంచి పద్ధతి కాదు... హైడ్రా, మూసీ పేరు మీద గరీబోళ్ల ఇండ్లను నాశనం చేస్తున్నవ్ పార్టీకి చెడ్డపేరొస్తున్నదంటే ఆమెపై పగపట్టిండు.. మోఖా కోసం చూసి బీజేపీ పార్టీవాళ్లకు ఉప్పందించిండు. మీనాక్ష నటరాజన్ నామినేషన్ కూడా ఎగురగొట్టిర్రు. ఆమె మీద దొంగ కేసు



పెట్టి.. నామినేషన్ ఎగరగొట్టేట్లు చేసిండు. సొంతపార్టీ వాళ్లకే న్యాయం చేయనోడు రాష్ట్రానికి న్యాయం చేస్తడా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# దేశ రక్షణ విధుల్లోకి మరో 200 మంది సిఐఎస్ఎఫ్ అధికారులు

## హైదరాబాద్ నిసాలో ఘనంగా దీక్షాంత్ పరేడ్



హైదరాబాద్ హకీంపేటలోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) కి చెందిన నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ (నిసా) లో 39వ బ్యాచ్ అసిస్టెంట్ కమాండెంట్లు, 19వ బ్యాచ్ సబ్–ఇన్స్పెక్టర్ల (ఎక్స్–సర్వీస్‌మెన్) పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) ఘనంగా జరిగింది. ఈ వేడుక ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న 200 మంది అధికారులు అధికారికంగా సిఐఎస్ఎఫ్ దళాలలో చేరారు. ఈ వేడుకకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



ముఖ్య అతిథిగా విచ్చేశారు. వీరితో పాటు సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ (డీజీ) ప్రవీణ్ రంజన్, సిఐఎస్ఎఫ్ సీనియర్ అధికారులు, రాష్ట్ర సివిల్ మరియు పోలీస్ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ అసిస్టెంట్ కమాండెంట్ పరీక్ష ద్వారా ఎంపికైన 76 మంది అసిస్టెంట్ కమాండెంట్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరిలో ఐదుగురు మహిళా అధికారులు ఉన్నారు. వారితో పాటు ప్రత్యేక వృత్తిపరమైన అభివృద్ధి కోర్సును 124 మంది సబ్–ఇన్స్పెక్టర్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ దీక్షాంత్ పరేడ్‌కు పరేడ్ కమాండర్‌గా అసిస్టెంట్ కమాండెంట్ మనీష్ కుమార్ రాయ్, పరేడ్ సెకండ్ ఇన్ కమాండ్‌గా అసిస్టెంట్ కమాండెంట్ సుశ్రీ రోష్ని దేవి నాయకత్వం వహించారు. ఈ బ్యాచ్‌లో అసిస్టెంట్ కమాండెంట్ సుమిత్ లత్వాల్ ఆల్ రౌండ్ బెస్ట్‌గా నిలిచి ప్రతిష్ఠాత్మక స్వోర్డ్ ఆఫ్ హానర్ పురస్కారాన్ని అందుకున్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ పరేడ్ క్రమశిక్షణ, అంకితభావం మరియు వృత్తిపరమైన నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. దేశ ఆర్థిక పురోగతికి, ప్రజా విశ్వాసానికి సిఐఎస్ఎఫ్ ఒక బలమైన రక్షణ స్తంభంగా నిలిచిందని అన్నారు. అదికారి భుజాలపై ఉన్న నక్షత్రాలు కేవలం హోదాను మాత్రమే కాకుండా, నమ్మకం, బాధ్యత మరియు నిబద్ధతను సూచిస్తాయని, వారు ఆదర్శంగా నడవాలని పిలుపునిచ్చారు. సిఐఎస్ఎఫ్ డీజీ ప్రవీణ్ రంజన్ మాట్లాడుతూ, ప్రస్తుతం సిఐఎస్ఎఫ్ దేశవ్యాప్తంగా 359 కంటే ఎక్కువ ప్రాంతాలలో భద్రత కల్పిస్తోందని, భవిష్యత్తులో ఎదురయ్యే సరికొత్త భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బలగంగా దీనిని తీర్చిదుద్దుతున్నామని పేర్కొన్నారు. బలగాల సామర్థ్యాన్ని పెంపొందించ డానికి సిఐఎస్ఎఫ్ అనేక మైలురాళ్లను సాధించింది. ఇందులో భాగంగా ఆర్‌టీసీ బెహ్రోర్‌ను రిమోట్ పైలట్ ట్రైనింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గుర్తించింది. బెంగళూరులోని 10వ బెటాలియన్‌ను మహిళా కమాండో మరియు క్విక్ రెస్పాన్స్ టీమ్ శిక్షణ కోసం ప్రత్యేక కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఇండియన్ ఆర్మీ మరియు నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్‌తో కలిసి నిర్వహించిన బ్యాటిల్ హార్డెనింగ్ ప్రోగ్రామ్ ద్వారా 2,643 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. అలాగే 2025--26 సంవత్సరంలో 4,500 కంటే ఎక్కువ మందికి కార్యాచరణ సామర్థ్యం పెంచే శిక్షణ ఇవ్వగా, సైబర్ సెక్యూరిటీ వార్‌ఫేర్ కోసం 1,600 మంది సైబర్ కమాండోలను సిద్ధం చేశారు. సైబర్ శిక్షణ మరియు అధునాతన పరిశోధనల కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ, ఐఐటీ మద్రాస్ మరియు ఐఐడీఎం కాంచీపురంతో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మరోవైపు నిసా హైదరాబాద్ అంతర్జాతీయ సామర్థ్య పెంపొంపు కేంద్రంగా ఎదిగి శ్రీలంక, నేపాల్ దేశాల అధికారులకు మౌలిక సదుపాయాల రక్షణ మరియు సరిహద్దు భద్రతపై కోర్సులు అందించింది. వివిధ రాష్ట్రాల పోలీస్ అకాడమీలు, పారిశ్రామిక భద్రతా దళాలకు చెందిన 2,000 మందికి పైగా సిబ్బందికి ఇండస్ట్రియల్ సెక్యూరిటీ, క్లోజ్ ప్రొటెక్షన్‌లపై 24 ప్రత్యేక కోర్సులలో శిక్షణ ఇచ్చారు. దీనితో పాటు 45 మంది అధికారులు ప్రత్యేక రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్ శిక్షణ పూర్తి చేయగా, బీహార్ ప్రభుత్వం కిషన్‌గంజ్‌లో 7వ ప్రాంతీయ శిక్షణా కేంద్రం కొరకు 110 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ వేడుకలో శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ కమాండెంట్లు 57 వారాల పాటు ఇండస్ట్రియల్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్, ఏవియేషన్ సెక్యూరిటీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, వీఐపీ సెక్యూరిటీ, అర్బన్ ఆపరేషన్స్, జంగిల్ వార్‌ఫేర్ మరియు ఆధునిక ఆయుధాల నిర్వహణపై కఠిన శిక్షణ పొందారు. సబ్–ఇన్స్పెక్టర్లు 21 వారాల శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ శిక్షణను కాంపిటెన్సీ బేస్డ్ ట్రైనింగ్ పద్ధతిలో నిర్వహించారు. సాంకేతికత, కౌంటర్ డ్రోన్ ఆపరేషన్లు, సైబర్ ముప్పుల నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ఈ అధికారులు భవిష్యత్తులో రేవుల భద్రత, జైలు భద్రత వంటి కొత్తగా విస్తరిస్తున్న బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించనున్నారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలలో ఉత్తమ శిక్షణా సంస్థగా నిసా అకాడమీ 2017--18 మరియు 2020--21 సంవత్సరాలలో రెండుసార్లు కేంద్ర హోంమంత్రి ట్రోఫీని గెలుచుకుంది. అంతేకాకుండా, 2024లో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ కింద ఈ అకాడమీ ఉత్కృష్ట సంస్థగా గుర్తింపు పొందింది. హైదరాబాద్ నిసాలో జరిగిన ఈ పాసింగ్ అవుట్ పరేడ్ దేశ అంతర్గత భద్రతను కాపాడటంలో మరియు దేశ ఆస్తులను రక్షించడంలో ప్రతిభావంతమైన నాయకులను అందించే సిఐఎస్ఎఫ్ నిబద్ధతను చాటిచెప్పింది.

# స్కూల్ వెహికల్స్‌కు ఫిట్‌నెస్ తప్పనిసరి

### రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్





విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు.

## పాస్ పోర్టు సేవల్లో తెలంగాణ పోలీసులకు ప్రతిష్ఠాత్మక అవార్డ్




పాస్పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. దేశంలోనే ఉత్తమ పోలీస్ ధృవీకరణ సేవలకు గానూ తెలంగాణ పోలీసులకు ఇన్స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ లభించింది. 2025–26 పాస్పోర్ట్ వెరిఫికేషన్లో విశిష్ట సేవలకుగానూ కేంద్ర విదేశాంగ శాఖ ఈ పురస్కారం ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు తెలంగాణ పోలీసులను ఎంపిక చేసింది విదేశాంగ శాఖ. 2026, జూన్ 19న న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్కు అధికారిక ఆహ్వానం అందింది. పాస్పోర్ట్ సేవా దివస్ సందర్భంగా డీజీపీ ఈ అవార్డు అందు కోనున్నారు. వేగవంతమైన, పారదర్శక పోలీసు ధృవీకరణ సేవలకు గానూ తెలంగాణ పోలీసులకు ఈ గుర్తింపు దక్కింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కుతున్నాయి. తెలంగాణ పోలీసుల సేవా నిబద్ధతకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ప్రజా కేంద్రిత సేవలందింపుతో జాతీయ గుర్తింపు సాధించారు తెలంగాణ పోలీసులు. ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికైన తెలంగాణ పోలీస్ శాఖకు పలువురు ప్రశంసలు తెలుపుతున్నారు.

## ఓయూలో ఆందోళనల సెగ



హాస్టళ్లు మూసివేయడంతో వసతి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆరోపిస్తూ నిజాం కాలేజ్ విద్యార్థులు ఉస్మానియా యూనివర్సి టీలో ఆందోళన చేపట్టారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టళ్లను వెంటనే పునఃప్రారం భించాలని డిమాండ్ చేస్తూ గత రాత్రి ఓయూ అడ్మి నిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. హాస్టళ్లు అందుబాటులో లేకపోవడంతో ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు తెలిపారు. బయట అద్దె గదుల్లో ఉండాల్సి రావడంతో అధిక ఖర్చులు భరించలేక ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నా మని, దీని ప్రభావం చదువులపై కూడా పడుతోం దని ఆవేదన వ్యక్తం చేశారు.

## నిమ్స్ మరో ఘాతుకం

బాలికపై లైంగికదాడికి యత్నం

హైదరాబాదు లోని నిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో ఓ బాలికపై లైంగిక దాడికి యత్నించిన ఘటన కలకలం రేపింది. పంజాగుట్ట పోలీసుల వివరాల ప్రకారం.. నిమ్స్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న భవనం వద్ద పనులు చేస్తూ ఓ కుటుంబం తాత్కాలికంగా నివాసం ఉంటున్నది. తల్లి దండ్రులు లేని సమయంలో బాలిక ఒంటరిగా ఉండటాన్ని గమనించిన శంభు బండారి అనే వ్యక్తి గదిలోకి తీసుకెళ్లి తలుపులు వేసి ఈ అఘాయిత్యానికి యత్నించాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోగా నిందితుడు పరారయ్యాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో బాలికపై జరిగిన అమానుష ఘటన మరువక ముందే, నిమ్స్ లాంటి ప్రముఖ ఆసుపత్రి ప్రాంగణంలోనే ఇలాంటి ఘటన జరగడం.. అక్కడి భద్రతా లోపాలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

# తెలంగాణలో ఈసారి తగ్గిన ఖరీఫ్ సాగు



రాష్ట్రంలో ఎప్పుడు లేనివిధంగా ఈ ఖరీఫ్ సీజన్లో పంట సాగు తగ్గుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఎల్నినో ప్రభావం తో రైతులు పండ్లు, తోటల సాగుకు కూరగాయలు,సిద్ధమవుతున్నారు. దీంతో వరిసాగు సగానికి పైగా తగ్గుతుందని భావిస్తోంది. ఈ వానాకాలం సీజన్లో134 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేయాలని గత నెలలో రైతులకు సూచించి ఆ దిశగా విత్తనాలు, యూరియా అందుబాటులో ఉంచింది. వాతావరణ శాఖ జూలై, ఆగస్టు నెలలో మధ్యంతర కరువు వస్తుందని, ఆరుతడి పంటలే వేయాలని ఆదేశించింది. వ్యవసాయ, ఉద్యాన శాఖ సంయుక్తంగా గ్రామాల్లో రైతులకు నీటి వినియోగం అధికంగా ఉన్న పంటలు వేయవద్దని తక్కువ నీరు అవసరమున్న పంటలే సాగు చేయాలని ప్రచారం చేస్తున్నాయి. వ్యవసాయ శాఖ ఈ సీజన్లో 95 లక్షల నుంచి కోటి ఎకరాలు వరకు వివిధ రకాల పంటలు సాగు అంచనా వేస్తుంది. గత వానాకాలంలో 131 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, ఈసారి వర్షాభావ పరిస్థితులతో 30 లక్షల ఎకరాల్లో సాగు తగ్గుతుందని భావిస్తోంది. ఈసారి సాగు అయ్యే దానిలో 45లక్షల ఎకరాలు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గ చూపుతున్నారు. దీనికి తోడు యూరియా కొరత ఉండటం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. యాప్ తీసుకరావడంతో బుకింగ్ చేసుకోవడం రైతులకు కష్టంగా మారింది. డిగ్రీ చదువుకున్న యువత కనిపిస్తే వారి ఇంటి వద్ద గంటల తరబడి వేచి చూసి యూరియా బుకింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో చాలా మంది రైతులు గతంలో కొనుగోలు చేసిన దానికంటే ఈసారి యూరియా వాడకం తగ్గిస్తున్నారు. పంట పండింతే చాలు అని అప్పులు చేయకుండా కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

### ఆరు తడితోనే ఆదాయం..

రైతులు కూరగాయలు, పండ్లు, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలు, శనగలు పంటలు వేస్తే అధిక ఆదాయం వస్తోందని ఉద్యాన శాఖ పేర్కొంటుంది. ఈ ఏడాది నుంచి మార్కెట్ సౌకర్యాలు మెరుగు పరుచుతున్నట్లు, చేనులో నుంచి తీసుకొచ్చి పంట అమ్మేందుకు ఇబ్బందులు లేకుండా ప్రయత్నాలు చేస్తుంది. మొన్నటి వరకు రైతులు కూరగాయలు, పండ్లు మార్కెట్కు తీసుకొచ్చినప్పుడే ధరల పడిపోతాయి. అదే దళారులు కొనుగోలు చేసి సరుకులు రెండింతలు ధరల వస్తోంది. ఈసారి అలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు చేపడుతోంది.

# డీఆర్డీఓ డబుల్ ధమాకా: రక్షణ రంగంలో సరికొత్త మైలురాయిని అధిగమించిన భారత్




భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని చేరుకుంటూ సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశీయ రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) అభివృద్ధి చేసిన మల్టీ–లేయర్డ్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ వ్యవస్థకు సంబంధించిన మూడు వరుస ఫ్లైట్ పరీక్షలు విజయవంతమయ్యాయి. శత్రుదేశాల బాలిస్టిక్ క్షిపణులను అవి లక్ష్యాన్ని చేరుకోకముందే గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసే అద్భుత సామర్థ్యాన్ని ఈ పరీక్షలు మరోసారి నిరూపించాయి. పరీక్షల సందర్భంగా ఇంటర్సెప్టర్ క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించి శత్రు క్షిపణులను పూర్తిగా నిర్వీర్యం చేశాయని రక్షణ శాఖ వెల్లడించింది. ఈ చారిత్రాత్మక విజయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ డీఆర్డీఓ శాస్త్రవేత్తల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయాలతో అంతరఖండ బాలిస్టిక్ క్షిపణుల ముప్పును సైతం సమర్థవంతంగా ఎదుర్కొనగల అధునాతన బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ సామర్థ్యాలు కలిగిన ప్రపంచ అగ్రదేశాల సరసన భారత్ నిలిచిందని ఆయన కొనియాడారు. దేశ భద్రతను పటిష్టం చేయడంలో ఈ సరికొత్త రక్షణ కవచం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే దిశగా డీఆర్డీఓ మరో కీలక అడుగు ముందుకు వేసింది. సంపూర్ణ స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన 'నావల్ యాంటీ–షిప్ మిస్సైల్–మీడియం రేంజ్' తొలి ఫ్లైట్ పరీక్షను కూడా డీఆర్డీఓ విజయవంతంగా నిర్వహించింది. సముద్ర ఉపరితలంపై ఉండే శత్రు నౌకలను మధ్య శ్రేణి దూరం నుంచే అత్యంత ఖచ్చితత్వంతో కూల్చేసే సామర్థ్యం ఈ క్షిపణికి ఉంది. ఈ రెండు వరుస విజయాలతో భారత సైనిక, వ్యూహాత్మక సామర్థ్యం సరికొత్త శిఖరాలకు చేరింది.

# మరణించినా జీవించేలా.. సమాజ హితం కోసం శరీర దానం

## లయన్స్ క్లబ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ గౌడ్, బోడకుంటి జ్యోతి మహోన్నత నిర్ణయం




పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

మరణం తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలనే గొప్ప సంకల్పంతో లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ గౌడ్, బోడకుంటి జ్యోతి మరణానంతర శరీర దానానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేడగోని వెంకటేష్ గౌడ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శరీర దాన పత్రాలపై సంతకం చేశారు. ఆయన స్ఫూర్తితో బోడకుంటి జ్యోతి కూడా శరీర దానానికి అంగీకరిస్తూ పత్రాలపై సంతకం చేశారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి మహోన్నత నిర్ణయం తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు వెల్ది ఆనంతరాములు మాట్లాడుతూ అవయవ దానం, శరీర దానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మరణానంతరం మట్టిలో కలిసిపోయే దేహాన్ని వైద్య విద్య, పరిశోధనల కోసం దానం చేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత మాట్లాడుతూ మహిళలు కూడా ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమాన్‌పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్, లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులు బుద్ధార్తి సతీష్ కుమార్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడగోని రాజమౌళి గౌడ్, కార్యదర్శి నల్లవల్లి శంకర్, శరీర దాతలు మేడగోని వెంకటేష్ గౌడ్, బోడకుంటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరీర దాతలను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

# బోయిన్‌పేట్‌లో నూతన రోడ్డు పనులకు శ్రీకారం



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

బోయిన్‌పేట్ కల్లు మండుగ నుంచి నాగులమ్మ గుడి వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులను 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత--క్రాంతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని ఆమె తెలిపారు. రోడ్డు మంజూరు, నిర్మాణానికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మున్సిపల్ చైర్మన్ వొద్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్‌లకు బోయిన్‌పేట్ ప్రజల తరఫున కౌన్సిలర్ శ్రీలత--క్రాంతి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఆమె పేర్కొన్నారు.

# నవమ దిన కార్యక్రమంలో పాల్గొన్న తొట్ల తిరుపతి యాదవ్



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు పొన్నం సారయ్య గౌడ్ నవమ దిన కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పొన్నం సారయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, స్థానిక సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, మాజీ ఎంపీపీ కోర్ కుప్పుల నీరజ, తులసిరామ్ గౌడ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, బేగంపేట్ ఉప సర్పంచ్ సందేల రేణుక కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వల శంకర్, వార్డు సభ్యులు మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి రాయమల్లు, వేముల రాజేందర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని నాయకులు ఆకాంక్షించారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## రూ. 26 వేల కనీస వేతనం అమలు చేయాలి: సీఐటీయూ నాయకులు




పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనంగా నెలకు రూ. 26 వేలును అమలు చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలను నిరంతరం పెంచడం వల్ల కార్మిక కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. ఈ నెలలో నిర్వహించే కార్మిక ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య, రాజేష్, పోచమ్మ, సుక్కమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## క్రైమ్ వాహనాలు, ప్రాపర్టీ విషయంలో జాగ్రత్త వహించాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా






పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రైమ్ వాహనాలు, కేసు ప్రాపర్టీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. శనివారం మంచిర్యాల జోన్ పరిధిలోని దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న అనంతరం పరిసరాలను పరిశీలించి, రిసెప్షన్, ఐటీ విభాగం, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం ఎస్ఐ రాజవర్ధన్‌ను స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది సమస్యలను కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, 5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ పోలీస్ స్టేషన్‌ను విభాగాల వారీగా విభజించి సిబ్బందికి బాధ్యతలు కేటాయించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు. క్రైమ్ వాహనాలు, కేసు ప్రాపర్టీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, ఎలాంటి పెండింగ్‌లు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.

# ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం: ఆర్జీ-3 జీఎం మధుసూదన్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహస్వామి ఆలయ అభివృద్ధికి సింగరేణి సంస్థ తరఫున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆలయ ప్రతినిధులు కోరగా, ఆర్జీ-3 జీఎంను కలిసి వినతిపత్రం అందజేయాలని సూచించారు. దీంతో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కొసనకాంత రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రతినిధులు జీఎం మధుసూదన్‌ను కలిసి వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన



వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం, ఆలయ ప్రాంగణం ముందు భూమి చదును చేయడం, ఆలయ ఆవరణలో ఐమ్యాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జీఎం మధుసూదన్, సింగరేణి సంస్థ పరిధిలో సాధ్యమైన మేరకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు తీగల రాజయ్య, భూస శ్రీనివాస్, బొజ్జ సతీష్, కొంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'సింగరేణి బాయి బాట"




సింగరేణి సంస్థను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని తీవ్రంగా నష్టపరిచిందని, ఇప్పుడు అదే నాయకులు "బాయి బాట" పేరుతో కార్మికుల ముందుకు రావడం విడ్డూరంగా ఉందని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తీవ్ర విమర్శలు చేశారు. శనివారం గోదావరిఖనిలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి సింగరేణి వ్యాప్తంగా చేపట్టనున్న "సింగరేణి బాయి బాట" కార్యక్రమం పట్ల బీఆర్ఎస్ నాయకులు ఉలిక్కిపడుతున్నారని అన్నారు. మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావును ఉద్దేశించి మాట్లాడుతూ, ఆయన మంత్రిగా ఉన్న కాలంలోనే సింగరేణి సంస్థ ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నదని ఆరోపించారు. సింగరేణి నుంచి ఉత్పత్తి అయ్యే బొగ్గు, విద్యుత్‌కు సంబంధించిన అంశాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల సంస్థకు సుమారు రూ. 25 వేల కోట్ల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కారుణ్య నియామకాల పేరుతో అవినీతి జరిగిందని, ఉద్యోగాల కోసం కార్మిక కుటుంబాల నుంచి భారీ మొత్తాలు వసూలు చేసిన వ్యవస్థకు ఆనాటి పాలకులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు కాదని, అవి "కరప్షన్ నియామకాలు"గా మారాయని విమర్శించారు. సింగరేణి సంస్థను రాజకీయాల నుంచి దూరంగా ఉంచాల్సిన అవసరం ఉండగా, బీఆర్ఎస్ పాలనలో సంస్థను రాజకీయ వేదికగా మార్చారని ఆరోపించారు. ప్రభుత్వ మంత్రుల కార్యాలయాలు, నివాసాల్లో ఉపయోగించిన ఫర్నిచర్, లైట్లు, సీసీ కెమెరాలు వంటి విలాస వస్తువుల కొనుగోళ్లలో కూడా సింగరేణి నిధులను వినియోగించారని అన్నారు. కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హెచ్ఎంఎస్ చేపడుతున్న "బాయి బాట" కార్యక్రమం కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్నదని, దీనికి వస్తున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు అసహనానికి గురవుతున్నారని రియాజ్ అహ్మద్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 ఏరియా హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు పోశం మాట్లాడుతూ, సింగరేణిలో కార్మిక భద్రతా ప్రమాణాలు పూర్తిగా దిగజారిపోయాయని ఆరోపించారు. భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సరిపడా పనిముట్లు అందించకుండా పనులు చేయిస్తున్నారని, నిరాకరిస్తే మెమోలు, ఛార్జ్‌షీట్లు జారీ చేస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై స్పందించాల్సిన గుర్తింపు సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ తమ స్వలాభాలకే పరిమితమై యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. అన్ని సంఘాలతో కలిసి సమ్మె నిర్వహిస్తామని ప్రకటించిన యాజమాన్యం, తరువాత తన వైఖరిని మార్చుకుని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మాత్రమే సమ్మె నిర్వహించడం అవమానకరమని అన్నారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, గత ప్రభుత్వాల వైఫల్యాలు, యాజమాన్య నిర్లక్ష్యాన్ని ప్రజల ముందుకు తీసుకురావడమే "సింగరేణి బాయి బాట" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుంచి సింగరేణి పరిధిలోని అన్ని డివిజన్లలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఎలాంటి ఆటంకాలు వచ్చినా వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ నాయకులు పోశం, ఇతర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక







# విజయ్-సంగీత మళ్లీ ఒక్కటయ్యారా?..

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రీ-యూనియన్ వార్తలు

తమిళనాడు రాజకీయాలు, కోలీవుడ్ వర్గాల్లో గత కొన్ని గంటలుగా ఒక వార్త హాట్ టాపిక్‌గా మారింది. తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ ఆయన భార్య సంగీత సోమలింగం మళ్లీ కలిసిపోయారనే ప్రచారం సోషల్ మీడియాలో విస్తృతంగా సాగుతోంది. గత కొంతకాలంగా వీరిద్దరి వైవాహిక జీవితంపై అనేక ఊహాగానాలు వినిపించిన నేపథ్యంలో ఈ వార్త అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో విజయ్ నటించిన సినిమాల ఆడియో లాంచ్‌లు, సక్సెస్ మీట్‌లు, ఇతర ముఖ్యమైన కార్యక్రమాలకు సంగీత తరచూ హాజరయ్యేవారు. అయితే ఇటీవల కాలంలో విజయ్ నిర్వహించిన రాజకీయ సభలు, పార్టీ కార్యక్రమాలు, పబ్లిక్ ఈవెంట్లలో ఆమె ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. ముఖ్యంగా విజయ్ తన రాజకీయ పార్టీ కార్యకలాపాలను విస్తరించిన సమయంలో కూడా సంగీత దూరంగా ఉండటంతో, ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు బలపడ్డాయి.

# మళ్లీ అలాంటి పాత్రల కోసం ఎదురుచూస్తున్నా..

### మనసులోని కోరిక బయటపెట్టిన కీర్తి సురేశ్




దక్షిణాది చిత్రసీమలో అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కథానాయిక కీర్తి సురేశ్. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తాజాగా తన సినీ ప్రయాణం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా 'మహానటి'లాంటి పాత్రలు మళ్లీ చేయాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేశ్, తన కెరీర్‌లో అత్యంత కీలకమైన చిత్రంగా నిలిచిన 'మహానటి' గురించి మాట్లాడారు. ఆ సినిమా తన జీవితాన్ని పూర్తిగా మార్చేసిందని, నటిగా తనకు కొత్త గుర్తింపును తీసుకొచ్చిందని చెప్పారు. ఇప్పటికీ ఆ చిత్రాన్ని గుర్తు చేసుకుంటే ఎంతో భావోద్వేగానికి గురవుతానని తెలిపారు.



# సంచలనాత్మక సీక్వెల్‌తో కమ్‌బ్యాక్?

2024లో వచ్చిన 'మేరీ క్రిస్మస్' తర్వాత కత్రినాకైఫ్ నటించలేదు. 2021లోనే నటుడు విక్కీ కౌశల్‌ని వివాహం చేసుకున్న ఆమె.. గత ఏడాది నవంబర్ 7న ఓ బాబుకి జన్మనిచ్చింది. అప్పట్నుంచీ నటనకు దూరంగా ఉంటూ మాతృత్వాన్ని ఆశ్వాదిస్తున్నది. అయినా ఆమె క్రేజ్ మాత్రం ఇసుమంత కూడా తగ్గలేదు. ప్రస్తుతం కత్రినా కంబ్యాక్ కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ వార్త ప్రస్తుతం బీటౌన్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకెళ్తే.. సామాజిక రుగ్మతలను, వాస్తవిక ప్రపంచంలోని వెలుగు నీడలను ఆవిష్కరిస్తూ 2001లో మధుర్ భండార్కర్ తెరకెక్కించిన 'చాందినీ బార్' చిత్రం ఎంతటి సంచలనాన్ని సృష్టించిందో తెలిసిందే. ప్రతికూల పరిస్థితుల ప్రభావం వల్ల బార్ డాన్సర్‌గా మారిన విధివంచితురాలిగా ఆ సినిమాలోని టబూ నటనకు జనం జేజేలు పలికారు. గత ఏడాది ఈ సినిమాకు సీక్వెల్ రానున్నట్టు అధికారిక ప్రకటన వచ్చింది. అప్పట్నుంచీ ఈ సినిమాకు చెందిన తదుపరి సమాచారం కోసం 'చాందినీ బార్' అభిమానులంతా ఎదురు చూస్తున్నారు. 'సెక్షన్ 375' ఫేం అజయ్ బహల్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాలో కత్రినా కైఫ్ ప్రధాన పాత్ర పోషించనున్నట్టు బీటౌన్‌లో వార్త బలంగా వినిపిస్తున్నది.

# 'సింగ' సింహగర్జన



గోపీచంద్ నటిస్తున్న ప్రతిష్టాత్మక యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సింగ'. యాక్షన్ కొరియోగ్రాఫర్ వి.వెంకట్ దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని 70ఎంఎం ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం సినిమా టైటిల్‌తోపాటు గోపీచంద్ ఫస్ట్‌లుక్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. పక్షుల కిలకిల రావాలతో మొదలయ్యే ఈ టైటిల్ గ్లింప్స్ ప్రేక్షకుల్ని దట్టమైన అడవిలోకి తీసుకెళ్తుంది. ట్రైబల్ నేపథ్య సంగీతం సినిమాపై ఆసక్తి పెంచుతుంది. అడవిలో సంచరించే పాంథర్‌ని తలపించేలా చీకటిలో మెరుస్తున్న రెండు కళ్లు.అందరినీ సర్‌ప్రైజ్ చేస్తూ అవి గోపీచంద్ కళ్లుగా రివీల్ చేయడం బావుంది. చేతిలో గొడ్డలితో ప్రతీకారంతో రగిలిపోతున్న పాంథర్‌లా గోపీచంద్ కనిపిస్తున్నారు.



# బాహుబలి, ఆర్ఆర్ఆర్ స్థాయి సినిమా

'తెలుగులో ఓ క్రేజీ మూవీ వచ్చిందని అంతా గర్వంగా చెప్పుకునేలా ఈ సినిమా ఉంటుంది. మనం విదేశాలకు వెళ్లినప్పుడు బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాల గురించి ఎలా చెప్పుకుంటామో 'రావు బహదూర్' గురించి కూడా అలా చెప్పుకుంటారు. ఇది నా ప్రామిస్. దర్శకుడు వెంకటేశ్ మహా ప్రాణం పెట్టి ఈ సినిమా తీశారు. ప్యాషన్ ఉన్న వారంతా కలిసి పనిచేసిన సినిమా ఇది. జూలై 4 నా పుట్టినరోజు. ఈ సినిమాను చూసి, నా బర్త్‌డే గిఫ్ట్ ఇస్తారని ఆశిస్తున్నా' అని హీరో సత్యదేవ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్'.వెంకటేశ్ మహా దర్శకుడు. చింతా గోపాలకృష్ణరెడ్డి, అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర నిర్మాతలు. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, నమ్రత శిరోద్కర్ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రం జూలై 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా 'నాట్ ఏ టీజర్' పేరుతో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన టీజర్ లాంచ్ కార్యక్రమంలో సత్యదేవ్ మాట్లాడారు. ఈ సినిమాకోసం ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవాల్సివచ్చిందని, ఈ పాత్రకోసం సత్యదేవ్ చాలా కష్టపడ్డారని, అద్భుతంగా నటించారని దర్శకుడు వెంకటేష్ మహా అన్నారు. ఇంకా కథానాయిక దీపా థామస్‌తోపాటు నిర్మాతలు కూడా మాట్లాడారు




# జంధ్యాలని గుర్తుచేస్తూ విభిన్నంగా ప్రమోషన్

అగ్ర హీరో వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో హిట్ మిషిన్ అనిల్ రావిపూడి ఓ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మాతగా, సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన సమర్పణలో, జీ స్టూడియోస్ సహ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి గ్రాండ్‌గా విడుదల కానున్నది. అగ్ర సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. ఈ విషయాన్ని వినోదాత్మకంగా ప్రకటిస్తూ దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన శైలిలో ఓ వినోదాత్మక వీడియోను విడుదల చేశారు.జంధ్యాల 'వివాహ భోజనంబు' సినిమాలో బ్రహ్మానందాన్ని సుత్తి వీరభద్రరావు సముద్రపు ఒడ్డున ఇసుకలో గొంతు వరకూ పాతిపెట్టి, ఊళ్ల పేర్లు చదివే సన్నివేశాన్ని రీక్రియేట్ చేస్తూ ఈ వీడియోని రూపొందించారు. ఇందులో బ్రహ్మానందం స్థానంలో జీవీ ప్రకాశ్‌కుమార్, సుత్తి వీరభద్రరావు ప్లేస్‌లో అనిల్ రావిపూడి కనిపించి, వినోదాన్ని పంచారు. పండుగ వాతావరణానికి తగ్గట్టుగా మంచి ట్యూన్ కావాలని అనిల్ అడగడం వీడియోలో నవ్వులు పూయించింది. ఈ వీడియోలో గేయ రచయిత అనంత శ్రీరామ్ కూడా భాగమయ్యారు,



## కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ తరగతులకు హాజరు కావాలి

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ తరగతులు ఆదివారం (జూన్ 14) ఉదయం 9 గంటలకు గోదావరిఖని ఖాజీపల్లిలోని శ్రీమయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా ఇంచార్జి సురేష్ షెట్కారి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొంటారని తెలిపారు. మంథని నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులు, సర్పంచులు, జిల్లా కమిటీ బాధ్యులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఐడీ కార్డు లేనివారికి అనుమతి ఉండదని, ప్రతి ఒక్కరూ పాస్‌పోర్ట్ సైజు ఫోటో వెంట తీసుకురావాలని, అక్కడికక్కడే ఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## కెక్కర్ల రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన తొట్ల తిరుపతి యాదవ్



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన కెక్కర్ల రాజయ్య ఇటీవల మృతి చెందగా, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ శనివారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, బేగంపేట్ ఉప సర్పంచ్ సందేల రేణుక కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వల శంకర్, వార్డు సభ్యుడు మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొల్లపల్లి రాయమల్లు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తొట్ల తిరుపతి యాదవ్



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

ముత్తారం మండలానికి చెందిన పెండం గణేష్ భార్య స్వప్న ఇటీవల మృతి చెందగా, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ శనివారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొల్లపల్లి రాయమల్లు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గో టు విలేజ్ కార్యక్రమానికి వీగాంలో ఘన స్వాగతం

అర్జున సమాచారం, మంచిర్యాల జిల్లా:ప్రతినిధి.

భీమిని మండలం, వీగాం గ్రామం: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన "గో టు విలేజ్" కార్యక్రమంలో భాగంగా భీమిని మండలంలోని వీగాం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులకు గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ భీమిని మండల అధ్యక్షుడు బోడ్డు రవిందర్ మాదిగ అధ్యక్షతన మాదిగ ప్రజలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని మాదిగ యువత విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్నత స్థానాలను సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు. అలాగే జూలై 7న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమ లక్ష్యాల సాధన కోసం గ్రామస్థాయిలో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు మిట్టపల్లి మల్లయ్య మాదిగ, మేరుగు శ్రీనివాస్ మాదిగతో పాటు పలువురు ఉద్యమ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ భారీ నిధులు

అర్జున్ సమాచారం మంచిర్యాల:ప్రతినిధి.

: రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్ రావు, రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ రావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ అభివృద్ధికి సుమారు రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. గత రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధి కోసం రూ.2,216 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఘాట్లు, ఇతర మౌలిక వసతుల నిర్మాణం కోసం మరో రూ.1,000 కోట్లను కేటాయించినట్లు తెలిపారు.



### బాసర నుంచి భద్రాచలం వరకు ఆధ్యాత్మిక మార్గం

గోదావరి నది పరివాహక ప్రాంతంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాల అభివృద్ధి, సుందరీకరణ కోసం రూ.802 కోట్లను కేటాయించి పనులు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

### వ్యవసాయ రంగానికీ ప్రాధాన్యం

ఆధ్యాత్మిక రంగంతో పాటు వ్యవసాయాభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. గూడెంగుట్ట ప్రాంతంలోని ఎత్తిపోతల సాగునీటి పథకం పనుల కోసం రూ.74 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు సేవలను ప్రశంసించినారు.

## కాకతీయ పాఠశాలను సీజ్ చేసి విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి: ఐక్య విద్యార్థి సంఘాలు

అర్జున సమాచారం, మంచిర్యాల జిల్లా:ప్రతినిధి.

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని గద్దరగడి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కాకతీయ పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, పాఠశాల ఏర్పాటు విషయంలో విద్యాశాఖ నిబంధనలను పాటించలేదని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం భవనానికి సంబంధించిన అద్దె ఒప్పంద పత్రం లేకుండానే వివిధ శాఖల నుంచి అనుమతులు పొందిందని, దీనికి సంబంధించి పలువురు అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం చేశారు. భవనానికి సంబంధించిన పూర్తి పత్రాలు లేకుండానే అనుమతి పత్రాలు జారీ చేయడం పలు సందేహాలకు తావిస్తోందని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించకుండా పాఠశాలకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. "ముందుగా పాఠశాల భవనం ఉందా? లేక అనుమతులు ముందుగా వచ్చాయా?" అని విద్యాశాఖ అధికారులను నిలదీశారు. విద్యాశాఖను తప్పుదోవ పట్టించిన పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, వెంటనే సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించడంతో పాటు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, తెలంగాణ విద్యార్థి సమైక్య మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతి కుమార్, జాతీయ విద్యార్థి కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బచ్చలి అభిరామ్, విద్యార్థి నాయకులు హర్షిత్, కార్తీక్, విష్ణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చిందం మహేష్



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్‌పల్లి ప్లాట్‌కు చెందిన కొలిపాక రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ శనివారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, వకీల్‌పల్లి పాల్గొన్నారు.

## శ్రీ ఆదివరాహస్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహస్వామి క్షేత్రంలో పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహదేవ్ సింగ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, బొజ్జ సతీష్, భూస శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్‌లు సహదేవ్ సింగ్‌ను స్వామివారి ప్రతిమ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోల్ దాసరి సది, చింతపండు మధు, ఎల్లబోయిన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 13

అడవి శ్రీరాంపూర్ తాజా మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి సోదరుడు ఎలిమిళ్ళ సమ్మయ్య ఇటీవల హుజురాబాద్‌లో మరణించగా, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడవి శ్రీరాంపూర్ సర్పంచ్ కొట్టే ఉపేందర్--అన్నపూర్ణ, వార్డు సభ్యులు దామ మదన్, వీరగోని అంజి, మార్త మహేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోడేటి శశికుమార్, రామ్ రాజయ్య, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ నాయకుడు లక్కం రాజు తదితరులు పాల్గొన్నారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.